# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర। ధర్మాత్ పరం నాస్తి। ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | కాకినాడ:—శనివారము, ఆగస్టు, ౨౭, ౧౯౨౧. | చందా సం॥ రు ౩.

సంచిక ౩౫. | 27/1921 | విడిసంచిక అ ౧.

## ఓమ్.

ఓ పరమేశ్వరా! నీ యాజ్ఞ చేతనే నేను ఈ లోకహితము కొరకు, నీ యిష్టము కొరకు, ఈ జనన మరణ రూపమైన దేహమును సంసారమును అనుసరించు చున్నాను.

---

## భక్తిరహస్యము.

——o.o——

బ్రాహ్మ మతావలంబియు, బ్రహ్మమతము నందు ప్రాచీన హిందూ ఋషి సాంప్రదాయముల తో పాటు క్రైస్తవాది మతముల యొక్క ఉత్కృష్ట సాధనలను ప్రార్థనాభావములను ప్రవేశ పెట్టిన బ్రహ్మానంద కేశవచంద్రసేను నకును, విగ్రహారాధకుడును, గుడిలోని అర్చకుడును, విశేషపాండిత్య ప్రకర్షలేని వాడును అయిన శ్రీ రామకృష్ణ పరమహంస స్వామికిని గాఢమైన అనురాగమును, స్నేహమును ఉండెడివని వినుచుందుము. తరుచు బ్రహ్మానందుని చూచుటకై రామకృష్ణస్వామి తన దక్షిణేశ్వర దేవాలయము నుండి కలకత్తా నగరమునకు బోవుచుండెడి వాడట. ఏదైన కారణముచే వారిరువురును కొంతకాలము కలిసి కొనుట కవకాశము లేక పోయినచో నెంతో గిలగిల కొట్టుకొనెడి వారట. విధివశముచే కేశవచంద్రుడు ముందుగా మరణించెను. అప్పుడు రామకృష్ణస్వామి మిక్కుటముగా విలపించెనట. 'హాగో! ఇంక నే నెట్లు జీవింపను, కేశవుడు వెళ్ళిపోయినచో' అని దుఃఖించి తాను తరుచుగా పడుచుండు మూర్ఛలో పడిపోయెనట. తాను సన్యాసి, భార్యను సహితము తల్లి రూపముగా చూచి విడిచిపెట్టిన పరమ విరాగి. అట్టివాడు, ఒక మానవుడు, తన మతమునకు చెందని వాడు, భిన్న సాధనలకు లోనయిన వాడు, చనిపోయినప్పుడు మృత్యువు యొక్క తత్వమును మరచి తన యాశ్రమ ధర్మమును మరచి పసిబిడ్డవలె నేడ్చుట కడు విచిత్రము.

దానియందే యిమిడి యున్నది, మత రహస్యమంతయు, భక్తి ప్రభావమంతయు. రామకృష్ణస్వామి చెప్పినట్లు భూమిమీద నుండి చూచినప్పుడు భూమి యొక్క విభాగములు కాన్పించును. ఇది వీధి, అది వాడ అని చెప్పుట కవకాశముండును. ఏ వాయు విమానము మీదనో భూమికి పైన కొంతదూరము పోతిమేని విశాలమైన భూమియంతయు నేకముగానే కాన్పించును. అదే విధమున మానవ హృదయము వికసింప నంతవరకు అనేకములైన భేదములు కన్పించును. ఎప్పుడు సంపూర్ణ భక్తి భావము కలుగునో, ఎప్పుడు ప్రాణనాథుడు వచ్చి హృదయపీఠము నలంకరించునో అప్పుడు సమస్త సంకుచితములును దూరమై పోవును. అప్పుడు నూతన వికాసముతో ప్రపంచము కనుపించును. తన సన్నిహితమైన స్వజాతియైన ఆత్మను దర్శింప మొదలుపెట్టును. తనకు ఆత్మయే కాని రెండవ దేదియు కనుపింపనే కనుపింపదు. ఈ ఆత్మ యెట్టి దేహమును ధరించినదో చూడదు. ఏ సాంప్రదాయములను తనకు సాధనముగా చేసికొను చున్నదో చూడదు. ఏ దేశమో చూడదు. ఏ భాషయో చూడదు. అప్పుడు కావలసినది ఆత్మయొక్క నిజ స్వరూపము. ఆ నిజస్వరూపమును చూచుట తోడనే ఆనంద నిమగ్నమగును. ఎంతకాలము ప్రాణనాథుడు మన హృదయమున గాక దూరమున నున్నాడో

ప్రకృతియందు, సంఘమునందు, కార్యములయందు మనకు కనుపించుచున్నాడో అంతవరకును, అంతర అంతరములుగా భేదములు కనబడుచునే యుండును. దేశభేదములు మతభేదములు సాంప్రదాయ భేదములు కనబడును. నిజముగా ఈశ్వరోపాసన చేయువాడు తన హృదయమును ఈశ్వరునితో లంకె వేయుటకు నేర్చుకొనిన వాడు ఏ విధమైన ఉపాసనను తిరస్కరింప జాలడు. ఎదుటివారి పద్ధతికంటె, తన పద్ధతి చులకన యనియు, అతనిలో నుండు భావము తన పద్ధతి ద్వారా వికసించుట కనకాశము కలదనియు, తలంచునే గాని యాతనిని తిరస్కరింప జాలడు. కన్నులను మూసికొని మానసికముగా ఉపాసనను చేయువారిని జూచి, కొందరు విగ్రహారాధనయందు విశ్వాస మున్నవారు పరిహసింతురు. ఆ పరిహసించు వారు ఆరాధనను కొంచెమైనను ఎరుగని వారే. వారు విగ్రహముల నైనను ఆరాధనము చేయుచు తమ హృదయములను కొంచెమైనను ఈశ్వరుని వైపునకు మరల్ప గలిగిన వారైనచో, భక్తి మాధుర్యమును చవిచూచినవారైనచో వారు పరిహాసము చేయరు. చేయలేరు. ఎప్పుడు కన్నుల మూసికొనిన మానవుడు ఎదుట కాన్పించునో, అప్పుడు తనకు అనుభవములో నున్న భక్తి మాధుర్యమునే అతడును గ్రోలుచున్నాడనకొనును గాని తిరస్కరింపడు. అదే విధముగ విగ్రహారాధకులను జూచి మానసికారాధన మంచిదని యుక్తిచే గ్రహించి అనుభవములో లేని వారు విగ్రహారాధకులను నిరసన భావముతో చూచి మూర్ఖులనకొనుచున్నారు. ఎప్పుడు తాను ఈశ్వరుని హృదయో కమలమునందు చూచి యాతని సాంగత్యభాగ్యము ననుభవించునో, అప్పుడు ఈశ్వరోపాసన నెవ్వరైన చేయుచుండిన యెడల తన ఆనంద పారవశ్యతయే తనకు జ్ఞాపకమునకు వచ్చి అతనిని చూచి తానును ఆనందించును. అతడు తనయంత చులకనగను, తన విధముగను ఆనందమును పొందజాలక పోయిన తన సాధనను అతనికి నేర్పజూచును కాని తాను తెలిసిన వాడననియు, వెలుతురలో నున్న వాడననియు, నాతడు మూర్ఖుడనియు, అంధకారములో నున్నవాడనియు, తలంపడు. ఎప్పుడు తాను ఈశ్వరుని సమీపమున గాక ఆయన నీడదగ్గర నున్నాడో, ఎప్పుడు తన భక్తి, ఉపాసనము టలె కాని హృదయస్థములు కావో అప్పుడే యీ నిరసన భావములను సంకుచిత భావములను కలుగునది. తను భక్తి సాధనచే ఆత్మోన్నతిని పొంది, ఆత్మ ప్రపంచమున విహరించుచున్న వారగుట చేతనే రామకృష్ణ పరమహంస స్వామియు, కేశవ చంద్రుడును అంత గాఢానురాగముతో మెలగ గలిగి తమ బాహ్య సాంప్రదాయములను సంపూర్ణముగా మరువ గలిగిరి. అట్టి భక్తి భావము, ధర్మ భావము కలిగియుండుట చేతనే, తన జాతివాడు కాక పోయినను, తన మతమువాడు కాకపోయినను ప్రపంచములో అనాగరిక జాతియని పిలువబడు హిందూ జాతికి చెందిన గాంధి మహాత్ముని తలచుకొని నప్పుడు తన ప్రభువైన యేసుక్రీస్తే జ్ఞాపకమునకు వచ్చునని అమెరికా ఖండమునందు క్రైస్తవమతాచార్యుడైన హేహామ్స్, క్రైస్తవ దేవాలయము నందు తన క్రైస్తవ శిష్యుల కుపదేశింప గలిగెను. ఇదే భక్తి రహస్యము.

త. న. శ.

# కులీనత.

[శ్రీ ఉమర్ అలీషా కవిగారు.]

వింధ్యాపర్వత శిఖరమున నొక నిగూఢమైన గుహాయందు ఒక దొంగలతెగ నివాస మేర్పరచుకొని ఆ పరిసర ప్రదేశములు జనపదములు పల్లెలు పట్టణంబులు దోచి వధావిధానములచే వసుంధరను రక్తవర్ణము కురిసెనో యన నెక్కడజూచినను భయముచే సంక్షుభితమగుచుండెను. అదివరకా ప్రాంతములు ననేక ఘంటాపదములు గలిగి కురుక్షేత్రమునుండి రామేశ్వరము వరకును కాశినుండి కాళహస్తి వరకును పోవు యాత్రికులును బాటసారులును అందు నిరంతర మగుపడుచుండిరి. వారొక్కరును గానరాకుండిరి. దారులన్నియు మూయబడినవి. వేకువజామున లేచి కోలకుల నభ్యంగన స్నాన మాచరించి కలశముల జలములు నింపికొని పురవీధుల పోవు పురంధ్రుల గజ్జెలందెల రవమును లేయూరగూడ వినబడలేదు. వ్యవసాయ జీవనమున సాధువులైన పౌరు లిండ్లలో నుండియు చరించుచుండిరి. ఎల్లవారి జీవనము క్షణభంగురముగా దోచుచుండెను.

మాళవమున శూద్రక మహారాజు పరిపాలించుచుండెను. వాని సేనావాహినిని గూడ ఈ చోరాగ్రేసరులు తాక నారంభించిరి. రాజతంత్రజ్ఞులు గూడ వారి నెట్లు పట్టుకొనవలయునో యను విషయమును గూర్చి చర్చించుచుండిరి.

అందొకడు.

తే॥ గీ॥ వేరు నాటుచు నున్నట్టి వృక్షపంక్తి
బల్మిమై నొక్కడది లాగ వచ్చు దాని
కొన్ని నాళ్లూరు కొన్నచో గొడ్డలి మొద
లైన వేసియు పెకలింపఁ బూనలేవు
నూతిలో నూరు జల నొక పూతిపుల్ల
వలనఁ గట్టును నది యూరు వరకు మిన్న
కున్న నేనుఁగులను ముంచు చున్నదదియె
అటుల నీ దొంగలను మన మణచకున్న
రాజ్యమును మిమ్ము మమ్మును రాజుగారి
నందఱిని మ్రింగగల రనాయాసముగను.

అనిన విని యాగడు దొంగలను పట్టుకొనుట కాఱితేఱిన రణవీరులను కొందఱిని నేమించి వారు ప్రచ్ఛన్న వేషముల దాల్చి ఆ వింధ్యాచల దరీద్వారముల వేచియుండిరి.

ఆ తస్కరాగ్రేసరు లొకనాడు ప్రాతఃకాలమున దోపిడికై బయలుదేరి వెళ్లిపోయిరి. వారి నికేతనము విజనమై పడియుండెను, ఆయవసరము నిరీక్షించి రాజభటులందు ప్రవేశించి దాగియుండిరి. సంధ్యాసమయ మరుదెంచుసరి కాపాటచ్చుట వి

శేషముగా కొల్లగొట్టిన ధనకనకంబులతో వచ్చి గుహాప్రవేశించి ఆయుధములతో సయితము మాసామ్ము లొకప్రక్క గాబోసిరి. తరువాత వారి నెత్తిపై తోలుత లంఘించిన శత్రువు నిద్ర. అప్పటి కొక జాము రాత్రి గడిచినది.

*కం. యూనూసను నాచార్యుఁడు
మీనోదర మందు జిక్కి మెలఁగిన పగిదిన్
భానుం డపరాద్రి నిశా
మానిని నోడిలోన జిక్కె మార్గశ్రీకుఁడై.

సూర్యుఁడా రీతి నస్తమించిన బ్రహ్మాండ దిక్తటములే మలీమసములైనప్పు డింక గుహాంతర్భాగము సంగతి వేరుగ నుడువనేల! అప్పుడా గూఢచారులు పోయి చోరుల చేతులు వారి వీపులపై వేసి విరిచికట్టి మరునాడు దెచ్చి రాజసన్నిధిని నిలువబెట్టిరి. రాజు వారి నందర నురి తీయుట కుత్తర విచ్చెను. ఆ దొంగల గుంపునం దొక సొగసైన పసిపిల్లవాడు గూడ గలడు. వాని ముద్దుగారు నెమ్మొగము నొక మంత్రి వీక్షించి రాజునకు కైవారము జేసి రాజా! ఈ శిశువును నాకొసంగ వేడుచున్నాను. ఏమనిన నీత డనపరాధి, వయసు రాని పసికూన గావున దండ్యుడు గాడు, అని విన్నవించెను. రాజది విని, మంత్రీ! నీకీ దుర్బుద్ధి యేలపుట్టినది?

తే॥ గీ॥ వంశ మెవనిది మేల్ గాదొ వాని కెపుడు
పుణ్యగుణములు చేకూర బోవవట్టి
ఖలునకు హితంబు గఱపుట గచ్చఁకాయ
కోట శిఖరాగ్రమున నిల్ప గోరనట్లె
గాన నెప్పుడు మతిమంతు లైనవారు
కుల విహీనుని దరిఁజేర్చు కొనరు జూవె
అందులో దొంగవంగడ మందు గలుగు
పేద పసిబాలవలె నున్న విషపు ఘుటిక
నితని తెగటార్చు టెంతయు హితము మనకు
అగ్ని నార్పియు మిణుగురు లార్పనట్లు
పాములను జంపి పిల్లల నోముచున్న
పామరుని బోలె పరిహాస పాత్రమైన
కార్యమని తోఁచి సేయుట కర్హమగునె
అమృతవర్షంబు గురిసిన నభ్రచయము
వేపకాయను తీపు లభించ నట్లు
నీచునకు నెన్ని విద్యలు నేర్ప పుణ్య
బుద్ధిగరపిన యోగ్యత బుట్టఁబోదు
జొన్నకఱ్ఱలు చెఱకులా గున్న గాని
రసము బెల్లంబు గాదు నీరసము గాని
నావచస్సుల విని విడనాడు మితని.

అనిన విని మంత్రి తలయూచి దేవా! తాము సెలవొసంగినది నిజము. అన్నిటికిని ఒకటే సూత్రము ననువర్తింపదు. పుట్టుకతో కొన్నిటికి నిమిత్తము లేదు. సహవాసము విద్య క్రమశిక్షణము గలిగిన నెల్లరును బుద్ధివంతులై విరాజిల్లగలరు. ఆకసమునుండి వర్షించు జలము నిర్మలమైన దైనను అది ప్రవాహరూప మవలంబించినప్పుడు గలిగిన సంసర్గమువలన దోషదూషితమై మలీనము గావచ్చును గాని అది స్వచ్ఛమైన తలమున నుండు నెడల నిర్మలత్వమునకు లోటు గానేరదు. అట్లే యీతస్కర కుమారుడు వాని జనకుని వెన్నాడియున్న నతని కవగుణంబులు పట్టువడియుండును గాని మహామహులైన విద్యాధికుల చెంతనున్న నీతడును మహాశయుడు గావచ్చును. సహజముగా మానవులు ఈశ్వర సంకల్పమున జన్మించినారు ప్రవర్ధమానమైన కొలది వారి తల్లి తండ్రుల మతమును బట్టి బౌద్ధజైన క్రైస్తవ మహమ్మదీయులుగా నెట్లు మారిపోవుచున్నారో అట్లే నతడును నా వెంట నాయింట నుండిన నా వంటివాడు కాగలడు.

తే॥ గీ॥ కడఁగి యసహాబె ఖాఫ్ శునకంబు కొన్ని
నాళ్లు వారిని వెంటాడి నరుని రూపు
దాల్చె నూహు ప్రవక్త పుత్రుఁడు సతము
ఖలుల సంగతి గూడి వంగడము మాపె
బ్రహ్మ కడుపునఁ బుట్టిన రావణుండు
రాక్షసుండయి తుది పద భ్రష్టుడయ్యె
అసుర పుత్రుడైన ప్రహ్లాదుఁ డసుర
సంగతినిమాని విబుధ ప్రసంగుఁడయ్యె
గాన జన్మకారణ మేది గాదు నిజము.

అని చెప్పగా విని సభ్యులా చోరపుత్రుని నమాత్యున కొసంగవలసినదని ఱేనితో చెప్పి యొప్పించిరి. రాజు విధిలేక వల్లెయని వానిని మరణదండన నుండి తప్పించి మంత్రి కిచ్చుచు ఇట్లనియెను. నే నీతనిని నీ కిచ్చుచుంటిని గాని నీ వీతనిని పెంచుట మాత్రము నాకిష్టము గాదు. రుస్తుం అను యోధునితో జాల్ యేమనియెనో వింటివా!

ఉ॥ వైరిని గాంచి యెంచకను వాఁడతి నీచుఁడు దుర్బలుండు ని
ర్వీర్యుఁ డటంచు; పెక్కువనవీథులఁ బారెడు చిన్నచిన్న వా
యేరులె యొక్కచోఁ గలిసె నేరియు నొంటెలు హానిపైని వి
స్తార వివిక్తవస్తు సముదాయములన్ వడిముంచు నెంతయున్.

అని చెప్పెను గాని మంత్రి వినలేదు. మంత్రి ఆ యపహర్తసూనుని గొనిపోయి గారవమున బెంచుచు విద్యావివేకముల గఱపుటకు పాధ్యాయుల నేమించి రాజకీయ గౌరవప్రపత్తుల నేర్పించెను. వాని వయోబల సమన్వితమై సౌందర్యమునకును అందుకు దగిన శేముషీవిశేషమునకును ప్రజలు మిగుల కొనియాడుచుండిరి.

ఒకనాడు భూవరుని మ్రోల తన దత్తుని యోగ్యతను ముచ్చటించుచు పండితుల బోధనాతిరేకంబున వాని పారంపర్యమైన దుష్టగుణములు పోయి, మేలిగుణములు వచ్చెనని విన్నవించెను.

రాజది విని నవ్వి.

ఆ॥ వె॥ వృకముపిల్ల తుదకు వృకముగాక మనుష్యు
లాదరించి పెంచి నవల విడువ
దాని తొంటిబుద్ధి పోనీయ దవసర
మైన పెంచువాని నైన మ్రింగు.

అని చెప్పెను. తరువాత కొన్నినాళ్లకా కన్న గాని కొడుకు పొరుగుననున్న తుంటరులాతనికి ప్రాణస్నేహితులై ఒక నిముషమైన విడువక తిరుగుచుండిరి. వారల దురభ్యాసములన్నియు నీతెక్కలికి పట్టుబడినవి. విద్య వానికి నేర్పిన జ్ఞానశిక్ష వాని హృదయవీధినుండి బాఱుగా పలాయనమై పోయినది. క్షమయము వేచి పెంచిన మంత్రిని వాని కుమారు లిరువురను నిద్రించుచుండగ తలలు నరికి ఉన్న ఆస్తియంతయు దోచుకొని వాని తండ్రి నివసించెడు వింధ్యాగమ గుహాద్వారమున దూరి పూర్వార్జిత పితృపీఠమలంకరించెను. ఈసంగతి రాజు విని వ్రేలు కఱచికొని చింతించుచు,

ఉ. కానక పాడు లోహమున ఖడ్గ మొనర్చిన మంచిదౌనె య
జ్ఞాని వివేకమంతుఁడును సజ్జనుఁడౌనొకొ యెంత మంచి వి
ద్యానిలయాననున్న జలదంబు పవిత్ర జలంబు లిచ్చినన్
గానను పువ్వులొక్కయెడ కంటకముల్ జనియించునొక్కెడన్

తే॥ గీ॥ చవిటి నేలను పాతిన చందనంబు
మొలచునే గింజ వ్యర్థమై పోవు గాని
ఖలున కొనరించు మేలు నిష్ఫలము నగుటె
కాదు సుజనుల కుపకార కారణంబు.

అని మిన్నకుండెను. (సాది అనువాదము.)

* యూనూస్ అనువాడు మహమ్మదీయ ప్రవక్తలలో నొకడు. ఈతడు శత్రు భయమున చేప కడుపులో ప్రవేశించి చిరకాలము దాగొనియెను.

సత్యమేవ జయతే

దేశాభిమాని

శనివారము, ఆగస్టు ౨౭, ౧౯౨౧.

## గోదావరిమండల మహాసభ.

—:o:-:o:—

ఈ నెల 21, 22, 23 తేదులను 15 వ గోదావరి మండల మహాసభ మా పురమున శ్రీయుత టంగుటూరి ప్రకాశము పంతులుగారి యాజమాన్యమున జయప్రదముగ జరిగినది. ఆహ్వానసంఘ సభ్యులు, ప్రతినిధులు కలసి 632 మందియు, ప్రేక్షకులు స్త్రీలును పురుషులును కలసి 500 మందియు సభ నలంకరించిరి. పురుషులు ప్రేక్షకులుగా వచ్చినను సొమ్ము చెల్లించవలసి యుండినప్పటికిని, అంత మంది మండల మందలి భిన్నప్రాంతముల నుండి వచ్చుట జనులలో గల యుత్సాహమునకు నిదర్శనముగా నున్నది.

ఇదివరకు జరుగుచుండిన మండలి సభలకును ఈ సభకును చాల భేదము కలదు. స్వరాజ్యము ఆదర్శముగా ప్రతి మండలసభయందును కొన్ని సంవత్సరముల నుండి ప్రకటింపబడు చున్నను, స్వరాజ్యము సిద్ధించుట స్వశక్తిపైనే యాధారపడి యున్నదను విషయము ఈ సభయందు పూర్తిగ అంగీకరింపబడి అందలి తీర్మానములు స్వశక్తి వికాసమునకు వలసిన స్వప్రయత్నములను గూర్చినవె అయియున్నవి. మన శక్తిని సంపాదించి అర్హతను కలిగించు మార్గములను గురించి ఆలోచన యేమియు లేకుండ రాజకీయములయిన కొన్ని హక్కులకొరకు ప్రభుత్వము వారిని యాచించుటతోడనో, అర్థములేని ఆందోళనముతోడనో, పూర్వపు సభలు కాలక్షేపము చేయుచుండెడివి. స్వాతంత్ర్యము ఒకరిచ్చునది, మరియొకరు పుచ్చుకొనునది గాదు. స్వశక్తితో పాటు స్వాతంత్ర్యమును దానంతటదియె చేకూరును. శక్తి యనగనే పశుబలము స్ఫురింపవచ్చును. కాని ఆత్మశక్తియె శక్తి. దాని ముందర పశుబలము శక్తియని పిలవబడుటకే తగదు. ఆత్మశక్తి ప్రేమ పూరితము, దౌర్జన్యరహితము, లోకహితకరము. పశుబలము స్వార్థయుతము, దౌర్జన్యసహితము, లోకకంటకము. ఆత్మశక్తియందు లక్ష్యము కుదురుటకు, దానిని వృద్ధి నొందించుటకు ప్రయత్నములు ప్రారంభమగుటకు గాంధిమహాత్ముని ప్రబోధమె కారణమని వేరుగ జెప్పనక్కరలేదు. గోదావరి మండల వాసులయందు ఆత్మశక్తిని విజృంభింప జేయుటయె యుద్దేశముగా గల యీ తూరి మండల మహాసభ యెడ మా సానుభూతి తెలుపుచున్నాము.

దేశీయు లెల్లను ఒక్కజాతి వారమను జ్ఞానము కలిగియుండవలెను. ఏ మతము వారైనను ఏ కులము వారైనను వారందరు భారతజాతికి జెందిన వారె, ఒక్క భారతమాత యొక్క బిడ్డలె. ఒకరి సుఖదుఃఖములు మరియొకరివి. ఒకరిని విడిచి యొకరు సుఖించుట యసంభవము. ఒకరు అధోగతి జెందిన అందరు అధోగతి జెందెదరు. దేశస్థులు తమ పరస్పర సంబంధము గుర్తించి యైకమత్యముతో జీవించిననే గాని ఎట్టిబలము వారియందుండ నేరదు. హిందువులు మహమ్మదీయాది యితర మతస్థులతోడను, తమయందలి పంచములు మొదలగు హీనజాతులతోడను సౌభ్రాత్రము నెరపచూచుట యెంతయు దేశపురోవృద్ధి సూచకము. మహమ్మదీయుల కిలాఫత్ సమస్య తమకును సంబంధించినటుల వారి యత్నములకు హిందువులు తోడ్పడుచున్నారు. నిమ్నజాతుల హైన్యమె తమ హైన్యమని యెరిగి యుంటరానితనమును తొలగించి వారి నభివృద్ధినొందించుటకై అగ్రజాతులవారు పూనుచున్నారు. కిలాఫత్ సంబంధముగను, నిమ్నజాత్యభివృద్ధి సంబంధముగను, గోదావరి మండల సభయందు తీర్మానములు గావింపబడెను. మతభేదము, కులభేదము సడలి యైకమత్యము ప్రబలుట మాకెంతయు సంతోషముగా నున్నది. సభా కార్యక్రమమునందు నిమ్న జాతులకు జెందిన వారెవ్వరును పాల్గొనలేదు. సభకు మాత్రము ఎవరో వచ్చిరని తెలుపబడెను. కార్యక్రమమునందు సహితము పాల్గొన గలిగిన పంచములు గోదావరి మండలమున గలరని తలంచుచున్నాము. అట్టివారిని ప్రోత్సహించి సభలో పాల్గొనునటుల కార్య నిర్వాహకులు చేసియుండిన యెడల చాల సమంజసముగా నుండెడిది. దేశీయులందరు సహోదరులని నమ్మి సంఘీభావముతో జీవిం

జీవించుటకు ప్రతిబంధకములుగ నున్న యన్ని యడ్డంకులు తొలగి నిర్మల దేశాభిమానము ప్రతి దేశపుత్రుని హృదయమున త్వరలో ప్రతిష్ఠితమగునని నమ్ముచున్నాము.

స్త్రీల తోడ్పాటులేనిది దేశ మభివృద్ధినొందుట యసంభవమని నేడు పురుషులు బాగుగ గుర్తించుచున్నారు. మాగంటి అన్నపూర్ణాదేవిగారి త్యాగము, ఉన్నవ లక్ష్మీబాయమ్మగారి సేవాదీక్ష, కొండ వెంకటప్పయ్య పంతులుగారి భార్యయొక్క మనోనిశ్చయము, డాక్టరు సుబ్రహ్మణ్యముగారి తల్లియొక్క ధర్మనిరతి, ఆంధ్రదేశమందలి నేటి యుత్సాహమునకు ముఖ్యకారణములుగ నున్నవియు, ఈ మండలసభ యింత యుత్సాహముతో గూడి యుండుటకు దేవసేవకు సిద్ధముగా నున్నామని చెప్పుచు భక్తి పూరితములును, ఉత్సాహ పూరితములును అగు ప్రసంగములు గావించిన దువ్వూరి సుబ్బమ్మగారును, తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారును కారకులనియు అగ్రాసనాధిపతి టంగుటూరి ప్రకాశము పంతులుగారు వెల్లడించిరి. స్వదేశవస్త్ర ప్రోత్సాహమునకు, మద్యపాన నిర్మూలనమునకు మనము గావించు యత్నములకు ప్రతికూలముగ దొరతనమువారు చేయు అక్రమపు టుత్తరువుల నుల్లంఘించుటకు సిద్ధముగా నున్నామని తెలిపిన సుమారు 350 మందిలో తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారును దువ్వూరి సుబ్బమ్మగారును ప్రథమమున సంతకముచేసి యుండిరి. వీరిరువురి యుపన్యాసములు గౌరవముతో, ఆదరముతో సభ్యులచే నాలకింపబడినవి. రాజ్యాంగ సభలయందు స్త్రీలు మాటాడుటయు, వారికింత ప్రోత్సాహ మొసంగబడుటయు గోదావరి మండలమున నిదియె మొదలని చెప్పవచ్చును. పురుషులు తమ సంకుచిత స్వభావము వీడి స్త్రీలను సన్మానించుటకు నేర్చుకొనిన తరువాత దేశమున నికనే యాశయము సఫలము గాకుండును? చిరకాలము నుండి తాము స్త్రీ స్వాతంత్ర్యమునకు చేయుచున్న కృషి నేడు విశేష రూపమున ఫలించుట సంఘ సంస్కర్తలకు అమితానందముగ నుండకమానదు.

వేశ్యలు వ్యభిచార వృత్తిని మాని తమ పిల్లలకు వివాహములు చేయవలెనను తీర్మానము నుపసాదించుచు ఒక పురుషుడు సభాస్థలి బహిరంగముగ వ్యభిచార దోషమునకు పరితాపము తెలిపి అందుకు ప్రాయశ్చిత్తముగా సభ్యులెల్లరకు పణమిల్లి యిక నా పాపమును తలపెట్టనని వాగ్దానము చేసెను. ఇదిమాకు అద్భుతముగా నున్నది. ఇట్టి చర్య యిటీవల నెప్పుడును జరిగినటుల నెరుగము. పరిశుద్ధ జీవనమునకై జనులను గాంధిమహాత్ముడు ఎటుల పురిగొల్పెనో తెలుపుట కిది యొక గొప్ప దృష్టాంతము. పవిత్రజీవన మబ్బినచో, మనకు సమస్త శుభములు చేకూరగలవు. సంఘ పారిశుద్ధ్యము వైపునకు దేశీయుల మనస్సు మరలుట, గాంధిమహాత్ముని యుద్యమము ఎంత గభీరమయినదో, ఎంత ధర్మబద్ధమైనదో చాటుచున్నది. వేశ్యలను నాట్యముల కొరకు పిలువగూడదని తీర్మానమున చేర్పబడినచో బాగుండెడిది. ప్రలోభనము తొలగించుటకును యత్న మావశ్యకము.

దొరతనమువారి యక్రమ కార్యములను జనులు దౌర్జన్యముతో నెదుర్కొన గూడదనియు, వాని నుల్లంఘించుట యావశ్యకమయినప్పుడు సహితము శాంతిపద్ధతినే యనుసరింపవలెననియు, బారిష్టరు ఉన్నవ లక్ష్మీనారాయణగారు, మాతృభూమి నృసింహాచార్యులుగారు, మహమ్మద్ సాయ్యా సాహేబుగారు దౌర్జన్యము పూనక శాంతముతో కారాగృహమునకు వెళ్లుటను ప్రశంసించుచు చేయబడిన తీర్మానము వలన హెచ్చరిక కలుగగలదు. దొరతనమువారి తప్పిదములను, దోషములను సహింపజాలక ద్వేషపూరితులయి బాంబులు రువ్వి, రివాల్వరులు పేల్చి, ఆంగ్లేయులను పరిమార్చుటకు దౌర్జన్యపద్ధతుల నవలంబించి భారత ధర్మమునకు, భారతవర్షమునకు అపఖ్యాతి దెచ్చిన రాజకీయాందోళకులు 1906, 1907 సంవత్సరముల ఆందోళనమున ప్రశంసింపబడిరి. ఆపొగడ్తలు ధర్మహానికి తోడ్పడునని ధర్మ తత్పరులు అప్పుడు భయపడి వానిని గర్హించిరి. శాంతియుతముగ, దౌర్జన్యరహితముగ అధర్మమును నెదుర్కొనుట ధర్మసాధకులెల్లరకు విధి. ఈవిధి గుర్తించుటచే మన దేశీయులు దేశము యొక్కయు ధర్మము యొక్కయు గౌరవము కాపాడగలరని విశ్వసించుచున్నాము. దేశములో శాంతిని ప్రబలజేయుటకై శాంతి సైన్యము నెలకొల్పుటకు ఒక తీర్మానము కూడ గావింపబడెను. ఆ తీర్మానము వెంటనే అమలులోనికి తీసికొని రాబడవలెనని గోరుచున్నాము.

స్వరాజ్యము ఈసంవత్సరము లోపుగ స్థాపింపబడవలెనను ఆకాంక్ష సభయందు వెలువరింపబడెను. స్వరాజ్యము వాంఛింపదగని ఏకూడని నికృష్ట విషయమొ గాదు. స్వరాజ్యము కోరుటలో తప్పులేదని అన్ని పక్షములవారు చెప్పునదియె. అందునకు యోగ్యత యొ

తవరకు కలదనియె విచారింపవలసిన విషయము. జనులు ఈ సంవత్సరము లోపుగ వలసిన యోగ్యత బడయుటకు యత్నించి బడసినచో స్వరాజ్యము లభ్యమగును. పడయలేనిచో, లభ్యముగాదు. ఆసంగతి గాంధి మహాత్ముడె స్పష్టముగ చెప్పుచున్నాడు. గడువు పెట్టుకొని ప్రయత్నించుట మాత్రము ఆవశ్యకమె. హిందువులు, మహమ్మదీయులు సకల మతస్థులు, సోదరత్వము బడయుట, నిమ్నజాతుల యెడ సమదృష్టి కలిగియుండుట, వ్యభిచారము విడుచుట, త్రాగుడు మానుట, స్వదేశ పరిశ్రమలు నెలకొల్పుట, ముఖ్యముగ స్వదేశపత్రము తయారు చేయుట, మున్నగునవి జనులు దీక్షతో సక్రమమార్గమున సాధించుటకు పూనుటయె ముఖ్యము గాని స్వరాజ్యాదర్శమును చెప్పుకొనుచు నూరక యాతురత పడుట వలన నెంత మాత్రము లాభము లేదనుట వాస్తవము.

---

అస్పృశ్యతా నివారణము:—

ఈ విషయమై గోదావరి మండల సభయొక్క ఆహ్వాన సంఘాధ్యక్షులు ఋలుసు సాంబమూర్తి గారు తమ ప్రసంగములో నీక్రింది మాటలు చెప్పిరి. నిమ్నజాత్యుద్ధరణ విషయమున వెంటనె తీవ్ర ప్రయత్నములు జరుపబడునని నమ్ముచున్నాము.

"నిమ్నజాతుల యెడల అస్పృశ్యతను తొలగించుటకయి ఎక్కుడు ప్రచారము జరుగవలసి యున్నది. ఈ విషయమున నభిప్రాయభేదము లెట్లున్నను నిమ్నజాతుల యుద్ధరణమునకు ఉత్తమ జాతులన్నియు నడుము కట్టుకొని పని చేయవలసిన భారము తమపై నున్నదని అందరును గుర్తించి పని చేయుచునే యున్నారు."

---

కాకినాడలో స్వదేశవస్తు ప్రదర్శనము:—

గోదావరిమండల సభతో పాటు కాకినాడలో స్వదేశవస్తు ప్రదర్శనము 20, 21, 22 తేదులను జరిగినది. ఈ క్రింది బహుమతు లొసంగబడెను.

నూరు నెంబరుపైగా నూలు వడికినందునకు,

I. బంగారుపతకము నందూరి అచ్యుత రామయ్య గారికిని,

II. వెండిపతకము నేత్రగంటి పాపాయమ్మ గారికిని ఈయబడెను.

పొడుగునను ఒకేమాదిరి నూలు వడికి నందునకు,

I. బంగారుపతకము కేసాప్రగడ లక్ష్మీ నరసింహ సుబ్బారావు గారికిని,

II. వెండిపతకము దాసరి కృష్ణమూర్తి గారి భార్యకును ఈయబడెను.

సన్ననూలు వడికి నందులకు కేసన మల్లిఖార్జున రావుగారికి ప్రత్యేకబహుమతి, బంగారు పతకము ఈయబడెను.

---

## సమాచారము.

—:-o-:—

మనకు కావలసినన్ని ఖద్దరు బట్టలును చీరలును దొరకని యెడల పూర్వము లంకా పట్టణమున సీతా మహాదేవి ధరించినటుల మనము గూడ చెట్ల ఆకులనే వసనములుగా ధరింపవగును గాని విదేశబట్టలను ధరింప గూడదని ఫెరుకుబాదులో శ్రీమతి సరోజినీ దేవిగారు ఉపన్యసించిరి.

నెల్లూరులో కల్లుపాటలను నిలుపుటకు ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు సభ జరుపుచుండగా ఒక సారాయి దుకాణదారు పాదరక్షతో ఆయనను కొట్టెనట. దానితో ప్రజలు తిరిగిపోయి 346 దుకాణములను పాడుటకు నిరాకరించిరి. కొట్టిన వానిని సత్కరించి పంపిరి.


గోదావరి మండల సభలో మద్యపానము, స్వదేశిబట్టల విషయమున నిర్బంధములు వచ్చిన యెడల శాసనాతిక్రమణము చేయుటకు 350 మంది దీక్షను తీసికొని సంతకములు చేసిరి. పైండా వెంకట చలపతిగారు, పురం వెంకటనారాయణగారు, లక్కరాజు సుబ్బారావుగారు, శ్రీమతులు తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారు, దువ్వూరి సుబ్బమ్మగారు మొదలగు ప్రముఖులు వారిలోగలరు.

యుద్ధము వలన ఇంగ్లాండునందలి సాంఘిక పరిస్థితులు మారినవి. ప్రభువులు తమ స్థిరాస్తులను అమ్మివేయు చున్నారు. జార్జిచక్రవర్తిగారు తనకు సంబంధించిన బార్టక్ మేనరు భవనము అమ్మదలచినట్లు తెలియు చున్నది.

వేల్సు యువరాజుగారు తన మిత్రుడగు జపాను యువరాజు ఆహ్వానము నంగీకరించిరి. 1922 వ సంవత్సరము మార్చి 22 వ తేదిని కరాచి వదలి సిలోన్, సింగపూరు, పినాంగు హాకాంగులను దర్శించి జపానుకు వెళ్ళెదరు.

---

## Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము, మంచిరకము ‘సిలెండరు’ వాచీ నిక్కెలు

| | | |
|---|---|---|
| వెండిది 12″ సైజు | రు. | 6-8-0 |
| డిటో 10″ సైజు చిన్నది | | 9-0-0 |
| రాత్రిలు చీకటిలో కన్పించు “రేడియమ్” చేతిగడియారము | రు. | 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | ,, | 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచీ | ,, | 25-0-0 |

## చలువ జోళ్లు.

——($)——

| | | |
|---|---|---|
| నాలుగు అద్దములు గల మబ్బురంగు జోడు | రు. | 6-8-0 |
| డిటో. రెండవ రకము | ,, | 5-0-0 |
| డిటో. గ్లోగోల్డుఫిల్ అద్దములు | ,, | 7-0-0 |
| ప్రక్కలను “వల్కనైటు” బిళ్లలును మబ్బురంగు అద్దములును గల “లారెన్సు & మేయో” కంపెనీ వారి “Amulet” | ,, | 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

వలయువారు:—

యం. హెచ్. రావు అండుసన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

## కేసరి—పత్నత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, నూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీధర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, నుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 5. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహోత్సర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

## P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatésa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

26. సుగంధ ముక్కుపొడి:—ఈ ముక్కుపొడి మేలయిన వాసన ద్రవ్యములచేర్చి సువాసనతో గూడినది. ఒక మనిషి ఒక దినమునకు యెంత ముక్కుపొడి నుపయోగించునో అంత పొగాకు పొడిలో ఈసువాసన పొడిలో ఒక చిటికెడు చేర్చినయెడల పొడియంతయు మిక్కిలి వాసనతో గూడినదియగును. ప్రత్యేకముగా నుపయోగించవలసినది లేదు. ఈ సుగంధ పొడిలో కలిపిన ముక్కుపొడి అనేక దినములవరకు సత్తువ చెడకయుండును. తలనొప్పి, పీనసము, జలుబు, ముక్కునుంచి నీరు కారడము, కపాలనొప్పి, ముక్కునందలి కంపు, మయికము మొదలయినవి తీరును. దీనిలో నవాచారము చేరలేదు. సాధారణముగా నస్యము నుపయోగించుటచే కలుగు దుర్గంధమును పోగొట్టి సువాసన కలుగజేయుటయే గాక ముక్కునందలి యే సువాసన చుట్టుకొనియుండును. పొడివేయు అభ్యాసమును క్రమేణ పోగొట్టును.

ఒక సీసాయందలి ముక్కుపొడి ఒక నెలకు చాలును. సీసా ఒకటికి వెల అణాలు 4. 1 టి మొదలు 3 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 4, 4 మొదలు 6 సీసాలకు వి. పి. శెలవు అణాలు 8, 7 మొదలు 12 సీసాలవరకు వి. పి. శెలవు 10 అణాలు ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి. పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధముల యొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన.

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగానున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0 వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనె వ్రాసుకొనవలయును.

| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యౌషధము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, [illegible] నొప్పులు, పోట్లు,

బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యౌషధము.

చక్కని డబ్బీతో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. [illegible] ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

అశోకవటి:—స్త్రీల దురవస్థలను తొలగించుటకు అమూల్యమయిన యౌషధము. ఋతు సంబంధమైన ముట్టుకట్టు మొదలగు నొప్పులను, రజోగర్భాశయములు అనేక కారణములచే జెడుటవలన నేర్పడిన వ్యాధుల నిది మొదలంట రూపుమాపును. వ్యాధి నివారణమైన పిదప గర్భాశయమునకు మంచి బలము నిచ్చి గర్భోత్పత్తియు సుఖప్రసవము ను దీని సేవవలన నేర్పడుచున్నది. వెల బుడ్డి 1 కి రు 0—14—0.

స్వర్ణవంగం:—శుక్ల నష్టములను, స్వప్నస్ఖలనములను, బోగొట్టుటలో సంజీవి వంటిది. మఱియు చిరకాలపు సెగరోగములను ధ్వంసము చేయును. 7 రోజుల మందు రు 4—0—0.

రక్తశోధక:—సవామేహములచేతను, రసదోషములచేతను, యింక ననేక కారణముల చేతను చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. కురుపులు, చీడ, తామర, మేహపొడలు, మొదలగు చర్మదోషములను మేహవాత నొప్పులను నిర్మూలముజేయును. నోటిపూతలను, అపుడపుడు వచ్చు కండ్ల కలకలను బోగొట్టును.

వెల బుడ్డి 1—కి రు — —0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము. పండిత్ మదరాసు.

ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్యప్ప వీధి, జి. టి. మదరాసు.



**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press, Cocanada, by the Editor, K. Hanumanta Rao.


To M. R. Ry. V. P. Rs. As.